
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 349 | హైదరాబాద్ | మంగళవారం | 03 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






● బాధితులను అదుకోవాలని ఆదేశం..
● జాతీయ విపత్తుగా ప్రకటించండి... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి.. విపత్తు పరిశీలనకు రావాలని విన్నపం
● మరణించిన వారి కుటుంబాలకు పరిహారం రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు
● పాడి పశువులకు రూ.30 వేల నుంచి రూ.50 వేలకు,మేకలు, గొర్రెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంపు
● తక్షణ సహాయ చర్యలకు ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లకు రూ.5 కోట్లు
● ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో పోలీసు సిబ్బందికి శిక్షణ
● భారీ వర్షాలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# వరదలపై రేవంత్ సమీక్ష..

**తెలంగాణవీణ/సూర్యాపేట/ఖమ్మం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ''పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తాం'' అన్నారు.**వరద సమయంలో బురద రాజకీయాలా?...** ''ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగింది. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాం. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్లారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు

వివరాలు 2లో

# అప్పట్లో భాజపాను ఎగతాళి చేశారు: ప్రధాని మోదీ



**తెలంగాణవీణ/దిల్లీ,సెప్టెంబర్ 2 :** పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో విపక్షాలపై ప్రధాని మోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. అంతర్గత ప్రజాస్వామ్యం లేకుంటే ఏం జరుగుతుందో కొన్ని పార్టీలను చూస్తే తెలుస్తుందన్నారు.భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన.. వినూత్నంగా ఆలోచించి సరిహద్దు గ్రామాలను కాషాయ పార్టీకి కోటలుగా మార్చాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.లోక్‌సభలో ఇద్దరు ఎంపీల నుంచి మొదలైన భాజపా ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భాజపా, అంతకుముందున్న జనసంఘ్‌ను ప్రత్యర్థులు ఎగతాళి చేశారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న భాజపా.. దేశ రాజకీయ సంస్కృతిని మార్చేందుకు చాలా కృషి చేసిందన్నారు. దేశమే తొలి ప్రాధాన్యం, ప్రజల సంక్షేమం వంటి సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంతోనే పార్టీ ఈ స్థాయికి చేరుకోగలిగిందని తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో చోటుచేసుకున్న కుంభకోణాల గురించి ప్రస్తుత తరానికి అవగాహన లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే 18-25ఏళ్ల యువత లక్ష్యంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. కేవలం సభ్యత్వాన్ని పెంచుకోవడం కోసమే ఈ కార్యక్రమం కాదని, పార్టీ సిద్ధాంతాలతో అనేక మందికి చేరువ కావడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. దిల్లీలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు. తొలి సభ్యత్వ రశీదును ప్రధాని మోదీకి అందజేసినట్లు జేపీ నడ్డా వెల్లడించారు.

# రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే


● చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్ అయిన వారికి రూ. 5 లక్షలు
● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్




# జిల్లాల్లో భారీ వర్షాలు స్కూళ్లకు సెలవులపై కీలక ఆదేశాలు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**తెలంగాణలోని దాదాపు 11 జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కురిసే హెచ్చరికలున్న 11 జిల్లాలైన ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమరంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపెల్లి, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల్లో వరదల పరిస్థితి, పునరావాస, సహాయక చర్యలను సమీక్షించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసే అవకాశమున్న ఈ జిల్లాల కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా

వివరాలు 2లో



# స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో భారీ ఊరట

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. స్మితా సబర్వాల్ పై వేసిన పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది. స్మితా సబర్వాల్ ఐఏఎస్ సెలక్షన్స్‌పై దివ్యాంగుల విషయంలో చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. ఆమె దివ్యాంగులు ఐఏఎస్‌ను ఎంపిక చేయడం ఎందుకని ఎక్స్‌లో ప్రశ్నించారు. అత్యవసర పనుల్లో వారు విధుల్లో పాల్గొనలేరని స్మితా సబర్వాల్ అన్నారు. అయితే దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆమె దివ్యాంగులను మానసికంగా దెబ్బతీస్తుందా చేసిన కామెంట్స్ పై చర్యలు తీసుకోవాలని పిటీషన్‌లో కోరారు. స్మితా సబర్వాల్ పై వేసిన పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది.ఆమెకు భారీ ఊరట దక్కింది.



# వరద పరిస్థితి కలచివేస్తోంది..

- తెలుగు రాష్ట్రాలకు వెంకయ్యనాయుడు విరాళం



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

### భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు



## పర్యటనలో బైక్ స్కిడ్.... మంత్రి పొంగులేటికి స్వల్ప గాయాలు



**తెలంగాణవీణ/ఖమ్మం,సెప్టెంబర్ 2 :** ఖమ్మం జిల్లా మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. జలగంనగర్, కేబీఆర్ నగర్, టెంపుల్ సిటీ, నాయుడుపేట వరద ముంపు బాధితులను పరామర్శించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలోని వరద బాధితులను పరామర్శించడానికి టు వీలర్‌పై వెళ్లారు.బైక్ ఒక్కసారిగా స్కిడ్ అయి పడిపోయారు. వెంటనే ఆయనను భద్రతా సిబ్బంది క్యాంప్ ఆఫీస్‌కు తరలించి ఫస్ట్ ఎయిడ్ చేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం...





**తెలంగాణవీణ/హుస్నాబాద్,సెప్టెంబర్ 2 :** హుస్నాబాద్ పట్టణంలో వరద ప్రభావితం అవుతున్న పలు కాలనీలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..భారీ వర్షాలు కురుసినప్పుడు హుస్నాబాద్ పట్టణానికి వరద తాకిడి తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ..హుస్నాబాద్ కి వరద లేకుండా ఉండడానికి పోతారం రోడ్డు , పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్మశాన వాటిక ,మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వరద రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,ఇతర ముఖ్య నేతలు ,అధికారులు..

## హైదరాబాద్-విజయవాడ మార్గంలో మళ్లీ మొదలైన వాహనాల రాకపోకలు..!

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**హైదరాబాద్-విజయవాడ మార్గంలో రాకపోకలు మళ్లీ మొదలయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఐతవరం వద్ద జాతీయ రహదారిపై వరద పోటెత్తడంతో అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా నందిగామ మండలంలో మున్నేరు వాగుకు వరద తగ్గడంతో అధికారులు వాహనాల రాకపోకలకు అనుమతించారు. ఐతవరంలో నిలిచిన వాహనాలను పోలీసులు దగ్గరుండి పంపించివేస్తున్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై దాదాపు 30 గంటల తర్వాత వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా గరికపాడు వద్ద కొత్త వంతెనపై నుంచి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి.వాహనాలను వంతెనపై నుంచి నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాల నేపథ్యంలో సూర్యాపేట, ఖమ్మం వైపు రెండుచోట్ల వాహనాల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాదాపు 30 గంటల పాటు తెలుగు రాష్ట్రాల మధ్య ఆయా మార్గాల్లో సంబంధాలు కట్టయ్యాయి. దాంతో ఆర్టీసీ బస్సులు, కార్లు, లారీలు నిలిచిపోయాయి. తెలుగు రాష్ట్రాల మధ్య 1400కుపైగా ఆర్టీసీ బస్సులు రదయ్యాయి. ఖమ్మం, విజయవాడ, మహబూబాబాద్ మార్గాల్లో వెళ్లే బస్సులను రద్దు చేశారు. పలు వాహనాలను హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా మళ్లించారు.



# కడెం ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ శ్రీధర్ బాబు

**- భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి**

**- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**



**తెలంగాణవీణ/నిర్మల్,సెప్టెంబర్ 2 :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి కడెం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు లోని వరద నీరు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలా వస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులో వాగుల సమీపంలోకి ప్రజలు వెళ్లకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్, డి ఆర్ ఓ భుజంగరావు, ఆర్డిఓ లు రత్న కళ్యాణి కోమల్ రెడ్డి, డిఎస్పి గంగారెడ్డి, పోలీసు రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొ డుతున్నాయి. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులను రద్దు చేయాలని అధికారులు నిర్ణయించారు.నిన్న రాత్రి వరకు 877 బస్సులను తెలంగాణ ఆర్టీసీ రద్దు చేసింది. ఈరోజు సోమవారం ఉదయం నుంచి 570 బస్సులను రద్దు చేశారు. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ , మహబూబ్‌బాద్ వైపుగా వెళ్ళే రోడ్లన్నీ జలమయం అవ్వడంతో బస్సు రూట్‌లన్ను పూర్తిగా బంద్ చేశారు.వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్ళీ బస్సులను నడుపుతామని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారిమళ్లించారు.ఖమ్మం జిల్లాకు యధావిధిగా బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.నేడు కూడా అతిభారీ వర్షాలు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ ప్రకటించింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ,తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.అటు రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నా యి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు..

## బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు:



**తెలంగాణవీణ/కోరుట్ల, సెప్టెంబర్ 2:** కోరుట్ల సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల సీ.ఐ బి సురేష్ బాబు వివరాలు తెలుపు తూ కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీ నరసయ్య వయస్సు 40 సంవ త్సరాలు అనునతను గత పది రోజుల నుండి కోరుట్ల పట్టణానికి చెందిన దాసరి రాజశేఖర్ కు నిందితుడు వివిధ ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నావు కనుక నీవు కోటి రూపాయలు ఇవ్వాలని ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరిస్తూ చివరకు 10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపుతానని బెదిరింపులకు గురి చేయుచు 31-8-2024 రోజున సాయంత్రం రాజశేఖర్ కు చెందిన టీవీ సర్వీసింగ్ సెంటర్ కు వచ్చిన నిందితుడు అక్కడ ఉన్న రాజశేఖర్ ను కత్తితో పొడిచి చంపుతానని తాను అడిగిన 10 లక్షలు రెండు రోజుల్లో సిద్ధం చేసుకోమని హెచ్చరించి వెళ్లిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సిఐ సురేష్ బాబు స్థానిక ఎస్సై ఎస్. శ్రీకాంత్ మరియు సిబ్బంది పురుషోత్తం, ఎల్లయ్య , శ్రీనివాసులు నిందితుడు లక్ష్మీ నరసయ్య ను రాజశేఖర్ కు చెందిన ఎస్ఎంటివి సర్వీసింగ్ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది అతని వద్దనుండి ఒక సెల్ ఫోన్ ఒక కత్తి మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సోమవారం రిమాండ్ గురించి కోర్టునకు తరలించనైనది.నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన సిబ్బందిని మెట్ పల్లి డిఎస్పి శ్రీ ఉమామహేశ్వరరావు అభినందించడం జరిగినది. అదేవిధంగా ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకొవడం జరు గుతుంది. గతంలో ఇదేవిధంగా అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదుచేసి జైలుకు తరలించడమైనది అని హెచ్చరించడం జరిగింది.

## జిల్లాల్లో భారీ వర్షాలు స్కూళ్లకు సెలవులపై కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు కురుస్తున్నందున, రానున్న భారీ వర్షాల వలన పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశముందని పోలీసు తదితర శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయించుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్‌కు 31 సభ్యులు, నాలుగు బోట్లు ఉన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు.ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నుండి ప్రస్తుతం 20000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, ఈ నీటి పరిమాణం ఎక్కువైతే నేడే పరీవాహక ప్రాంతాల్లో తగు ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని తెలియజేశారు.మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుండి వచ్చే నీటి పరిమాణాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని తగు జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని అన్నారు. ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్న తమను సంప్రదించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టరేట్‌లలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లు 24 / 7 పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో ఎస్పీలు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్‌లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపామన్నారు..

# వరదలపై రేవంత్ సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

చేయడం సరికాదు" అని మండిపడ్డారు.**ఇంతటి వరద ఎన్నడూ చూడలేదు: డిప్యూటీ సీఎం భట్టి...** "నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇంతటి వరద చూడలేదు. వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రాణ నష్టనివారణ చర్యలు తీసుకున్నాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా యంత్రాంగం ప్రాణాలు పెట్టి శ్రమించారు. వాతావరణం అనుకూలించక హెలికాప్టర్లు అందుబాటులోకి రాలేదు. సీఎం తాత్కాలిక నష్ట పరిహారం ప్రకటించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకుంటాం" అని హామీ ఇచ్చారు.**రాజకీయాలకు ఇది సమయం కాదు..: మంత్రి పొంగులేటి...** "మున్నేరు పరివాహక ప్రాంతంలో ఇంత వరద ఎప్పుడూ చూడలేదు. వరదలకు రూ.వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. సీఎం కేంద్రం సాయం కోరదామన్నారు. ప్రతిపక్షాలు చేతనైతే మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపత్కర పరిస్థితుల్లో రాజకీయా లు చేయొద్దు" అని హితవు పలికారు. **24 గంటల్లో పునరుద్ధరణ పనులు పూర్తి: మంత్రి తుమ్మల...** "మున్నేరు పరివాహక ప్రాంతంలో అతి తక్కువ సమయంలో 46 సెం.మీ వర్షం కురిసింది. 24 గంట ల్లో ఖమ్మంలో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తాం. అన్ని శాఖ సమన్వయంతో సహాయక చర్యలు చేప ట్టతాం. బాధితులు కుదుటపడేంత వరకు అధికార యంత్రాంగం శ్రమించాలి" అని సూచించారు.

# రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే

**● చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్ అయిన వారికి రూ. 5 లక్షలు ● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్**



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్2 :** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం రూ. 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డినే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే అంతకన్నా మోసం మరొకటి ఉండదు, ముఖ్యమంత్రి గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.**బాధితులకు 5 లక్షల సాయం..** అదే విధంగా, వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన, డ్యామేజ్ అయిన వారికి రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు సాయం చేస్తామని చెప్పారు. ఆ హామీని కూడా నెరవేర్చండి. ప్రభుత్వం అసమర్థత, చేతగానితనం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం కారణంగానే ప్రాణనష్టం జరిగింది. ఇకనైనా ప్రజల ప్రాణాలు రక్షించేందుకు చర్యలు చేపట్టి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు భరోసా కల్పించండి అని కేటీఆర్ సూచించారు.

## నిండా మునిగారు... రైతన్నలను ఆదుకోండి

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నారు సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు.. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు ఎమోషనల్ ట్వీట్ చేశారు.ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు,కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడం పై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్దరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని, ఆహారం నీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

తెలంగాణవీణ తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# హుస్నాబాద్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్....

- 15 రోజుల్లో మున్సిపల్ టౌన్ లో జరుగుతున్న జాతీయ రహదారి , డ్రైనేజీ, విద్యుత్ స్థంబాల పనులు పూర్తి చేయాలని డెడ్ లైన్
- మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న జాగల్లో నీటి నిల్వలు ఉన్న గడ్డి పొదలు ఉన్న నోటీసులు ఇస్తూ హెచ్చరికలు
- జాతీయ రహదారి పనుల్లో మిగిలి ఉన్న ఎన్క్రోచ్ మెంట్ ఇళ్లు తొలగింపు చేసి రోడ్డు త్వరగా పూర్తి చేయాలి
- నాళాల దగ్గర కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారికి హెచ్చరిస్తూ నోటీసులు
- భారీ వర్షాలకు నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్ల వివరాలు ఇవ్వాలి
- పొతారం నుండి హుస్నాబాద్ వచ్చే వరద నీరు పట్టణంలో వచ్చి షాపులు, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో దానికి శాశ్వత చర్యలు
- హుస్నాబాద్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**తెలంగాణవీణ/సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 2:** భారీ వర్షాలకు హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనిల్లోకి, షాపుల్లోకి నీరు రావడం ప్రజల ఇబ్బందుల దృష్ట్యా హుస్నాబాద్ శాసన సభ్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణం నుండి వెళ్తున్న జాతీయ రహదారి పనులు ఆలస్యం పై మంత్రి పొన్నం ప్రభాకర్ అసహనం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పనులు ప్లానింగ్ ప్రకారం నిర్వహించకుండా అతుకుల బొంత లాగ సగం సగం పనులు చేస్తూ రోడ్డు నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. జాతీయ రహదారి పనుల్లో భాగంగా రేపు విద్యుత్ స్తంభాలు తొలగించి వేగంగా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ పనులు పూర్తికాగానే డ్రైనేజీ వ్యవస్థ పూర్తి చేయాలని తెలిపారు. పోతారం నుండి పట్టణంలోకి వచ్చే వరద నీరు డ్రైనేజీ లో సక్రమంగా వెళ్ళేలా ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలో వ్యాపారస్తులకు ఇబ్బంది పెడుతున్న ప్రధాన సమస్య వరద నీరు అని దాని సమస్య పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే 15 రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు , డ్రైనేజీ వ్యవస్థ ,విద్యుత్ పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులకు డెడ్ లైన్ విధించారు. పట్టణంలో జాతీయ రహదారి పనులు జరిగే రోజుల్లో ట్రాఫిక్ డైవర్షన్ చేసి అటు పనులు వేగవంతం చేయడంతో పాటు పట్టణంలో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే జాతీయ రహదారి పనులు గతంలో ఇచ్చిన ప్రొసీజర్ ప్రకారమే నడుస్తున్నాయని పనుల విషయంలో ఇప్పటికే మున్సిపల్ తీర్మానాన్ని నిర్వహించింది అని గుర్తు చేశారు. పనులు ఎవరు అడ్డుకున్న పోలీస్ భద్రతను ఏర్పాటు చేయాలని ఏసిపి కి ఆదేశించారు. జాతీయ రహదారి లో ఎన్క్రోచ్మెంట్ చేయాల్సిన ఇళ్ల కు 3 రోజుల సమయం ఇచ్చి కంప్లీట్ చేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న సిద్దిపేట జిల్లాకి చెందిన మూడు మండలాల పై కూడా చర్చించారు. భారీ వర్షాల వల్ల డెంగ్యూ ,మలేరియా ,చికెన్ గున్యా, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎక్కడ వ్యాధి లక్షణాలు ఉన్న వెంటనే మంచి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో ఉన్న హాస్పిటల్ లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని హాస్పిటల్ సుపరిండెంట్ కి సూచించారు. నీళ్ళు నిల్వ ఉండడం వల్లే వ్యాధులు వస్తున్నాయని పట్టణంలో అక్కడ చెట్లు కొట్టకుండా పొదలు ఉండి,నీరు నిల్వ ఉన్న ఖాళీ జాగల యజమానులకు , దాంతో పాటు నాళాల పై కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మించిన వారికి నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఇల్లీగల్ గా నిర్మాణాలు చేపట్టిన వారికి అనుమతులు ఎవరు ఇచ్చారని ,ఇల్లీగల్ కట్టడాలను గుర్తించి వారికి నోటీసులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు. వారి వద్ద నుండి టాక్స్ వసూలు చేయాలన్నారు. కొత్త చెరువు నుండి అలుగు పొంగి పట్టా భూమి కలిగిన రైతుల పొలాల నుండి వెళ్ళడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని దానిని కాలువ ద్వారా డైవర్ట్ చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.హుస్నాబాద్ పట్టణంలోని నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా విద్యుత్ సమస్యలు ఉండకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వర్షాలకు హుస్నాబాద్ ఆర్టీసి డిపో గోడ కూలడంతో పక్కన ఉన్న ఇళ్ళకి ప్రమాదం తప్పిందని ఆగోడ త్వరగా నిర్మించుకొని ఇతరులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆర్టీసి డీఎం కి సూచించారు. నిన్నటి వర్షాలకు అక్కన్నపేట మండలంలో రోడ్లు బాగా దెబ్బతిన్నాయని పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ రోడ్లు,కల్వర్టు లు , మినీ బ్రిడ్జీలు దెబ్బతిన్నాయో వివరాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో రోడ్ల మలుపుల వద్ద చెట్లు పొదలు లేకుండా క్లియర్ చేయాలని పంచాయతీ సెక్రటరీ ల ద్వారా ఎక్కడెక్కడ ఉన్నయో వివరాలు సేకరించాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో శానిటేషన్ ,స్ప్రేయింగ్ పనులు వేగంగా చేయాలని సూచించారు.హుస్నాబాద్ డిగ్రీ కాలేజి కి వరద నీటిలో మునిగిందని తన దృష్టికి వచ్చిందని దానికి ముందున్న స్మశాన వాటిక దగ్గర నీళ్ళు వెళ్ళేలా క్లియర్ చేస్తే డిగ్రీ కాలేజి ముంపు పరిష్కారం అవుతుందని వెల్లడించారు. బస్వాపూర్ దగ్గర వరద నీరు వస్తుండడంతో ప్రస్తుతం సిద్దిపేట హుస్నాబాద్ రాకపోకలు నిలిచిపోయాయని అక్కడ నిర్మిస్తున్న బ్రిడ్జి వారం త్వరగా అందుబాటులోకి తేవాలని జాతీయ రహదారి అధికారులకు ఆదేశించారు.సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు ,ఏసిపి,ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్,ఇరిగేషన్ డీఈ ,ఈఈ లు , నేషనల్ హైవేస్ డీఈ ,ఆర్ అండ్ బి డిఈ,పంచాయతీ రాజ్ డీఎల్పివో, ఎంపిడివో,ఎలక్ట్రిసిటీ డిఈ, ఏఈ , హాస్పిటల్ సుపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి...




**తెలంగాణవీణ/సిద్దిపేట జిల్లా:** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఇతర ముఖ్య నేతలు..మంత్రి పొన్నం ప్రభాకర్దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారికి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నవారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు అన్ని రకాలుగా అవకాశాలు ఇవ్వడానికి వారు చూపెట్టిన చొరవకు వారు ఇచ్చిన మార్గదర్శకత్వనికి ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా..

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమీషనర్

**తెలంగాణవీణ/రామగుండం:** అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనారం గ్రామ చెరువును సీపీ సందర్శించి మత్స్యకారుడి గల్లంతు ఘటనపై ఆరా తీశారు. హుస్సేన్ మియా వాగు, గుంపుల వద్ద మానేరు వరద ఉధృతిని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి అత్యవసర వేళల్లో భద్రత చర్యలపై అధికారులకు సూచనలు చేశారు..

## బీ-అలెర్ట్: భారీగా పెరగనున్న కూరగాయల ధరలు


**తెలంగాణవీణ/హైదరాబాద్:**గతకొన్ని రోజుల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండ కారణంగా ఏపీ, తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా వానలు కురుస్తున్నాయి.దీంతో చాలా జాతీయ రహదారులు నదులను తలపిస్తున్నాయి. అనేక ప్రాంతాలు నీట మునిగాయి. ఇలాంటి నేపథ్యంలోనే సామాన్య ప్రజలు ఓ విషయాన్ని గుర్తు చేసుకోవాలి. త్వరలో కూరగాయల ధరలు భారీగా పెరగనున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మరి అందుకు గల కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం కూరగాయల ధరలే భారీగా ఉన్నాయి. వాటిని కొనలేక సామాన్యుడు అల్లాడిపోతున్నాడు. ఏ రకం కూరగాయాలను చూసిన ధరలు ఎక్కువగానే ఉన్నాయి. ఇప్పుడు ఉన్న కూరగాయల ధరలకే తట్టుకోలేక సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఇలాంటి సమయంలో త్వరలో ఇంకాస్త పెరుగుతాయనే వార్తలు బయటకు వస్తున్నాయి. గతకొన్ని రోజులుగా కురుస్తున్నవానలకు భారీగా పంట నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ



మధ్యకాలంలో కురిసిన వానలకు కూరగాయల పంటలు బాగా దెబ్బతిన్నాయి. అలానే మార్కెట్లకు రావాల్సిన కూరగాయల వాహనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి.దీంతో మార్కెట్లో కి రావాల్సిన కూరగాయలు ఆలస్యం అవుతున్నాయి. దీంతో ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న కూరగాయల నిల్వలు తగ్గిపోయి.. రాబోయే రోజుల్లో సప్లయ్ బాగా పడిపోతే ధరలు అమాంతం పెరగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయాలు వంటి వాటిధర భారీగానే ఉండగా త్వరలో మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైన వరకు కూరగాయలను ముందుగా సేకరించుకుంటే ఉత్తమమని పలువురు అభిప్రాయపడుతున్నారు. వరదల సాకుగా చూపి వ్యాపారస్తులు కూడా కూరగాయల ధరలు అమాంత పెంచేస్తారని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికి రానున్న రోజుల్లో కూరగాయల ధరలు పెరగనున్నాయనే నేపథ్యంలో సామాన్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం.బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయుగుండ కారణంగా దక్షిణ భారత దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వానలు కురిస్తున్నాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలపై పగబట్టినట్లు వరుణుడు తీవ్ర స్థాయిలో విజృంభించాడు. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్, నల్గొండ , హైదరాబాద్ లో వానలు దంచికొట్టాయి. అలానే ఏపీ లో చూసినట్లు అయితే కృష్ణా, గుంటూరు జిల్లాలపై ఓ రేంజ్ లో విరుచుకపడ్డాడు. గత శని, ఆదివారం కురిసిన వానలకు విజయవాడ సముద్రాన్ని తలపించింది. అంతేకాక అనేక రైలు, రోడ్డు మార్గాలు వరదల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో రవాణ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మొత్తంగా ఈ వరదల ప్రభావంతో రానున్న రోజుల్లో కూరగాయల ధరలు మండిపోనున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి..

---

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దిగవంత వై యస్ రాజశేఖర్ రెడ్డి సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలి




**తెలంగాణవీణ/కోరుట్ల, సెప్టెంబర్ 2:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అదేశాల మేరకు వారి నివాసం లో ఘనంగా నిర్వహించారు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అంది మారు తీమాట్లాడుతూ వైఎస్సార్ 1949 లో జన్మించి 28 సంవత్సరాలకె ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు ఆరు సార్లు ఎమ్మెల్యే గా నాలుగు సార్లు ఎంపిగా గేలిచి ఓటమి ఎరుగని నేతగా నిలిచారని గుర్తుచేశారు మరియు 2004. సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీని గేలిపించి సీఎం అయ్యారు అప్పుడు రైతులు పడుతున్న కష్టాలను చూసి తోలి సంతకం ఉంచిత కరేంట్ పైల్ మిద పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుబుద్దిన్ పాషా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్, కోరుట్ల ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత రాజ్, కల్లెడ గంగాధర్, ఆనంద్ రెడ్డి,తోగిటి నాగరాజు,సమీర్ సర్కార్,కోరే రాజ్ కుమార్,యండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణవీణ/మంథని:** సోమవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో తన చిరునవ్వుతో చేరుగాని ముద్ర వేసుకొని ప్రజల మన్ననలు పొంది ఎన్నో జనరంజక పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని పలువురు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వొడ్నాల శ్రీనివాస్,జనగామ నర్సింగరావు, గొటికారి కిషన్ జి, మంథని సత్యం,అజీమ్ ఖాన్,పెరవీణ లింగయ్య, పర్షవేనా మోహన్,మండల కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి..

**- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**తెలంగాణవీణ/జవహర్ నగర్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గారితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో వైస్సార్ గారి లోటు తీరనిదన్నారు. వైస్సార్ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుతాడి సాయికుమార్, ఎస్సీ సెల్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, బీసీ సెల్ ప్రెసిడెంట్ నందిమల్ల సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, ఉపాధ్యక్షులు మాట్లా శ్రీనివాస్ , నాయకులు నర్సింగరావు ముదిరాజ్, భాస్కరరావు, నాయకం భాస్కర్, సాయి కృష్ణ, కుమార్, విజయ్, నరసింహ , లక్ష్మిలు పాల్గొన్నారు.

# డివిజన్లో వినాయక చవితికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**- కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** డివిజన్లో వినాయక చవితి సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు.. సోమవారం డివిజన్లో వినాయక చవితి పండుగ సందర్భంగా, పండుగకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తుజాగ్రత్తల గురించి మౌలాలిలోని ప్రధాన రహదారులను వర్షాలకు దెబ్బ తిన్న గుంతలు పూడ్చడం వంటి పలు రకాల విషయాలపై అన్ని రంగాల అధికారులతో సమావేశాన్ని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఇంజనీరింగ్ అధికారి మధురిమ, వాటర్ వర్క్స్ అధికారి ఉదయ్ ,శానిటేషన్ అధికారులు శ్రీనివాస్,SFAలు,లైన్మెన్లు, విద్యుత్ లైన్మెన్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, CMD ఇన్చార్జులు ఇంకా కాలనీ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. కాలనీ ప్రెసిడెంట్లు గత రెండు సంవత్సరాలుగా సాంక్షన్ అయ్యికూడా మొదలుకాని పనుల గురించి అధికారులను ప్రశ్నించడం జరిగింది. త్వరలోనే మొదలు పెడతామని అధికారులు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా , మౌలాలి జనరల్ సెక్రటరీ శివా గౌడ్, ప్రసాద్ చౌదరి పాల్గొన్నారు.

# రుణమాఫీ ఎఫెక్ట్.. స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే!!



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో లేనట్టేనని అధికార పార్టీ వర్గాలు చెప్తున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రస్తుతం రైతులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఈ సమయంలో ఎన్నికలకు వెళ్తే అంతే సంగతులని రుణమాఫీ రైతుభరోసా నిధులు జమ చేశాకే ఎన్నికలకు వెళ్లాలని పార్టీ సీనియర్లు పలువురు ఎమ్మెల్యేలు సీఎంకు సూచించినట్టు తెలిసింది. వాస్తవంగా రైతు రుణమాఫీ మీద కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలు, నమ్మకం పెట్టుకున్నది. దీనికి విపరీతమైన ప్రచారం చేయడంతోపాటు సంబరాలు కూడా నిర్వహించారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం సీన్ రివర్స్ అయింది. అరకొర రుణమాఫీపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను అధికారులను నిలదీస్తున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. ఒకే దఫాలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 40 శాతం రైతులకు మాత్రమే మాఫీ చేశారని మిగిలిన 60 శాతం మంది రైతుల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు. రుణమాఫీ అయిన వారి కంటే కానీ వారే ఎక్కువగా ఉన్నారని ఆ ప్రభావం ఎన్నికలపై పడుతుందని క్షేత్రస్థాయి క్యాడర్ సమాచారం ఇచ్చినట్టుగా పార్టీ వర్గాలు చెప్తున్నాయి.ఎన్నికలకు వెళ్లాలంటే రాబోయే రోజుల్లో రుణమాఫీకి రూ.14 వేల కోట్లు రైతు భరోసాకు దాదాపు రూ. 10 వేల కోట్లు అవసరమవుతాయని వ్యవసాయ అధికారులు లెక్కలు వేశారు. వీటికే మొత్తం రూ.24వేల కోట్ల వరకు అవసరమవుతాయి. హామీ ఇచ్చినట్టుగా ఆసరా పింఛన్‌ను రూ. 4 వేలకు పెంచాల్సి ఉంటుంది. దీనికి అదనంగా రూ. 1000 కోట్లు అవసరమవుతాయని తేల్చారు. వీరి సంఖ్య దాదాపు 45 లక్షలుగా ఉన్నది. కాబట్టి పెన్షన్ పెంచి ఇవ్వకుంటే ఆ ప్రభావం ఎన్నికలపై పడుతుందని వారు బీఆర్ఎస్‌వైపు మళ్లే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. దీనికితోడు ఉద్యోగులకు ఐదు డీఏలు కల్యాణలక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇలా అనేకం అంశాలు ప్రభుత్వం మెడపై కత్తిలా వేలాడుతున్నాయి. ప్రజలు ఇంత ఆగ్రహంగా ఉన్న సమయంలో ఎన్నికలకు వెళ్తే పార్టీకి ప్రతికూల ఫలితాలు వస్తాయని పార్టీ సీనియర్లు ఎమ్మెల్యేలు చెప్పినట్టు తెలిసింది. ఎన్నికలను త్వరగా నిర్వహిద్దామని మొదట అనుకున్నా ఇప్పట్లో ఎన్నికల జోలికి వెళ్లవద్దన్న ఆలోచన చేసి వెనక్కి తగ్గినట్టుగా చెప్తున్నారు. దీంతో వచ్చే ఏడాది మొదటి త్రైమాసికం కల్లా రుణమాఫీ రైతు భరోసా నిధులను జమచేసి ఆ తరువాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్టుగా సమాచారం.**కొత్త కమిషన్‌తో మరింత ఆలస్యం? ...** రెండు రోజుల క్రితమే బీసీ కమిషన్ గడువు ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా ట్రిపుల్ టెస్ట్‌కు డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఉన్న కమిషన్ గడువు పొడిగించి ఉంటే త్వరగా నివేదిక వచ్చి ఉండేది. కానీ ఆ కమిషన్ గడువు పొడగించలేదు. ఇది కూడా ఎన్నికలు ఇప్పట్లో లేవనడానికి ఆధారమని చెప్తున్నారు. కొత్త కమిషన్ నియామకానికి ప్రభుత్వం మొగ్గ చూపినట్టుగా సమాచారం. కమిషన్ నియామకం తరువాత ట్రిపుల్ టెస్ట్ సుప్రీంకోర్టు తీర్పు ఇతర రాష్ట్రాలు ఏ విధంగా చేశాయి? తదితర అంశాలపై అధ్యయనం చేయాల్సి ఉంటుం ది. ఈ తరువాత గ్రామాల్లో ఓటరు జాబితా ఆధారంగా కానీ లేదంటే బీసీ గణన ప్రకారం కానీ రిజర్వేషన్ ఖరారు చేయాల్సి ఉంటుంది. ఈ నెల 21 తరువాత తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ఆ తరువాత ఓటరు జాబితా ప్రకారమా లేదా జనాభాలో బీసీ గణన చేయడమా అన్నది నిర్ణయించాల్సి ఉంటుంది. కులగణన అయితే కనీసం ఆరేడు నెలల సమయం పడుతుందని ఓటరు జాబితా ప్రకారం తీసుకున్నా కనీసం రెండు నెలల సమయం పడుతుందని బీసీ సంఘాల నాయకులు అంచనా వేస్తున్నారు. ఇదంతా కాకుండా హడావుడిగా మమ అనిపించేస్తే జరిగే పొరపాట్లపై కోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి కోర్టుకు వెళ్తే ప్రక్రియ మొదటికి వచ్చే అవకాశం ఉందని ఇప్పట్లో ఎన్నికలు ఉండవని చెప్తున్నారు. ఇలా ఏ విధంగా చూసినా స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో ఉండవని వచ్చే సంవత్సరమే జరిగే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.**42 శాతానికి పడని అడుగులు...** రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన అఖిలపక్ష సమా వేశంలో బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి స్పష్టత రాలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో అర్భా టంగా ప్రకటించారు. అచరణకు వచ్చేసరికి ప్రభుత్వం కుంటి సాకులు చెప్తున్నదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు సాధ్యం కాదని పార్టీపరంగా రిజర్వేన్లు ఇద్దామని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడాన్ని బట్టి చూస్తే బీసీలకు గతంలో కంటే రిజర్వేషన్లు పెరిగే అవకాశం లేదని అంచనా వేస్తున్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ పనులకు... కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి

**- ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి ఆదేశం**



**తెలంగాణవీణ/కరీంనగర్** :ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గా నికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపా యలతో ఎస్సీ కాలనీల్లో పనులు పట్టాలని, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడా నికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారు లను కోరారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి (తిమ్మాపూర్), వెంకన్న(మానకొండూర్), మల్లేశం (శంకరపట్నం), స్నేహజ్యోతి (గన్నేరువరం), సమ్మయ్య ( బెజ్జంకి), అజహార్ (ఇల్లంతకుంట) తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం...



**తెలంగాణవీణ/కీసర:** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిందని ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాగారం మున్సిపల్ 7వ వార్డ్ బ్రహ్మయ్య కాలనీ లో నివాసముంటున్న, కుందనపల్లి మాధవి కృష్ణ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 25,500 చెక్ ను ఎమ్మెల్యే మల్లా రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమం లో మధు గౌడ్ ,రాధాకృష్ణ, యాదగిరి లు పాల్గొన్నారు.

## నంది కంటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు...

**- బాలుర వసతి గృహములో అన్నదానం**





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** రాష్ట్ర ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నంది కంటి శ్రీధర్ కు గుత్తి రామచందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం మల్కాజ్గిరి సర్కిల్,139 డివిజన్ లోని ఉప్పర్ గూడ లో వాత్సల్య సింధు నిరాశ్రిత బాలుర వసతి గృహమున విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.మల్కాజ్గిరి సర్కిల్ BRS నాయకులు వాసగొని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామచందర్, వంశీ ముదిరాజ్, ఎమ్మార్ శ్రీనివాస్ యాదవ్, వాసు, భాగ్యనంద్, శ్యామ్, రాములు, విట్టల్, కిరణ్, వి సతీష్, సూర్య ప్రకాష్, రుక్మత్, హబీబ్ ,ఉదయ బాబు, నాగరాజు గౌడ్, అన్నమ్మ, నవనీత, లలిత, స్వరూప, లీనా, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## శ్రవణ్ మిత్ర మండలి మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేత



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** అర్హులైన మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్స్,శ్రవణ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు ఊరపల్లి రాంబాబు , కార్పొరేటర్ శ్రావణ్ శివపురి తన కార్యాలయం లో విద్యార్థులకు అందచేశారు. దాదాపు 15 మంది విద్యార్థులకు 15000/- రూపాయల చొప్పున ఇస్తూ పిల్లలు బాగా చదువుకొని దేశానికి సేవ చెయ్యాలని, తర్వాత వారికీ సహాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో బిజెపి నేతలు శివానంద్, శాస్త్రీ, రాజు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం 03 సెప్టెంబర్ 2024
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
హైదరాబాద్

# ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన పొలాల అమావాస్య వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

**తెలంగాణ వేణ/ఉప్పల్:** ఉప్పల్ నల్లపోచమ్మ ఆలయంలో పొలాల అమావాస్య వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన పొలాల అమావాస్య సందర్భంగా ఉప్పల్ నల్లపోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన ఆర్య వైశ్యుల అన్నదాన కార్యక్రమానికి ఆర్యవైశ్య బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ



కార్యక్రమంలో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిక్కుమల్ల సుధాకర్ గుప్త, ప్రధాన కార్యదర్శి నూకల ప్రభాకర్ గుప్త, సంఘం సభ్యులు బిక్కు మల్ల రమేష్ బిక్కుమల్ల అంజయ్యు గుప్తా, బిక్కుమల్ల రవి,రేణిగుంట్ల కిరణ్ కుమార్, బిక్కుమల్ల సంతోష్, బిక్కు మల్ల దయాకర్, బెజవాడ చంద్ర ప్రకాష్, పెద్ది రమేష్, మనసాని హరిప్రసాద్, కాసం సంతోష్ గుప్తా, గౌరీశెట్టి శ్రీనివాస్, తేనుకుంట్ల ప్రవీణ్, పాలడుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# మాకు కావాల్సింది వర్గీకరణ కాదు లంబాడీల తొలగింపు

### - లంబాడా ఆదివాసి సమస్యపై కమిషన్ నియమించండి? - ఆర్టికల్ 342 క్రింద రాజ్యాంగ ఆమోదం లేని వారికి ఎస్టీ రిజర్వేషన్ ఎలా ఇస్తారు? - ఉస్మానియా రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం



**తెలంగాణ వీణ/ఓయూ:**ఇటీవల కాలంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సమస్య అనే అంశం సుప్రీంకోర్టు తీర్పు తర్వాత తెరపైకి వచ్చింది ఈ క్రమంలో ఎస్టి వర్గీకరణ అంశం కూడా చర్చకు నడుస్తున్న క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ న్యూ సెమినార్ హాల్ లో ఆదివాసి పరిశోధక విద్యార్థి సాగబోయిన పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసి సంఘాలతో ఎస్టీ వర్గీకరణ సమస్యలు సవాళ్లు అనే అంశంపై చర్చ గోష్టి అని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క చర్చ కార్యక్రమంలో ఆదివాసి ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరావు, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, ఆదివాసి అద్వకేట్ అసోసియేషన్ అరెం పాపారావు, మెడికల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బోర్ర తిరుపతయ్య, అలం కిషోర్ తుడుందెబ్బ రాష్ట్ర లీగల్ కార్యదర్శి, గోండు వాన దండకారణ్య పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అద్వకేట్ సోడే వెంకటేష్, ఆదివాసి విద్యార్థి సంఘం నేతలు అరెం అరుణ్ కుమార్, కల్తీ వెంకన్న, బొచ్చు నరేష్, కొర్రి రాజు, సున్నం సతీష్ తో పాటు తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు. అంతిమంగా సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఎస్టీ వర్గీకరణ అంశం అనేది ప్రస్తుత తరుణంలో శాస్త్రీయమైన అంశం కాదని ఇందులో అనేక రకాల రాజ్యాంగపరమైన సమస్యలు సవాళ్లుతో ముడిపడి ఉన్నదని అన్నారు. భారత రాజ్యాంగంలో 1950 జనవరి 26న గుర్తించబడిన ఆర్టికల్ 342 కింద ఉన్న షెడ్యూల్డ్ తెగలు కాకుండా 1976లో ఆర్టికల్ 342 రాజ్యాంగ సవరణ పార్లమెంట్ లో జరగకుండా అక్రమంగా ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడీల వలన పూర్తిగా ఆదివాసీల రిజర్వేషన్లు కోల్పోయామని, బతుకు ఆగమవుతుందని అసలు లంబాడీలు ఎస్టీలు కాదని పోరాటం చేస్తున్న క్రమంలో వర్గీకరణ అంశం అనేది సరి అయింది కాదని రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా తీర్మానించింది. అసలు ఎస్టీ జాబితాలో లేని వారికి ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరిస్తూ రిజర్వేషన్లను కల్పించడం రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతి అని పేర్కొన్నారు. లంబాడాలు నిజాం కాలంలో (బీసీ - A)గా ఉన్నారని, ఉమ్మడి మద్రాస్ ప్రెసిడెన్సి లో (ఎస్సీ) లుగా ఉన్నారని, రాజ్యాంగ అమలులోకి వచ్చేనాటికి కూడా తెలంగాణ రాష్ట్రంలో (బీసీ ఏ) లో ఉన్నారని అన్నారు.1976లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ నీ గెలిపించడం కోసం వారిని ఎస్టీ జాబితాలో కలుపుతామని ఓట్ల కోసం హామీ ఇచ్చి తదనంతరం ఎస్టీ జాబితాలో కలపటం అనేది సాధ్యం కానందున 1976లో ఎమర్జెన్సీ సమయం ఉన్నందున అధి విఫలం అవటంతో మలిదప 1978లో కేవలం 149 జీవో ద్వారా ఎస్టీ జాబితాలోకి "డీ నోటిఫైడ్ ట్రైబ్ " సంచార జాతులుగా మాత్రమే జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. నేటికీ లంబాడీలు 149 జీవో ద్వారానే ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న విషయాన్ని తెలిపారు. జీఓ ద్వారా ఎస్టీ హెూదా రాదు అని అన్నారు. అటువంటప్పుడు లంబాడీలు ఎస్టీ జాబితాలోకి రారని వారితో కలిపి ఎస్టీ వర్గీకరణ చేయటం అనేది రాజ్యాంగ విరుద్ధం అవుతుంది తప్ప సాధ్యం కాదని అన్నారు. లంబాడీ ఎస్టీ జాబితాలోకి వచ్చిన తర్వాత మహారాష్ట్ర (బీసీ) ఛత్తీస్గడ్( ఎస్ సి) రాజస్థాన్ (ఓసి) కర్ణాటక (ఎస్సీ) లుగా ఉండి అసంఖ్యక లంబాడి జనాభా తెలంగాణ రాష్ట్రంలోకి వలసలు వచ్చి ఆదివాసుల రిజర్వేషన్లు మొత్తం కూడా విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో కొల్లగొట్టారని ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగా మార్చినారని అన్నారు.1976లో 1,72,000 ఉన్న లంబాడీ జనాభా 2021 నాటికి 50 లక్షలు ఎలా పెరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. 1976లో లంబాడీలు ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలో ఉంది కాబట్టి ఆదివాసీలకు న్యాయం చేయటం కోసం లంబాడ - ఆదివాసి సమస్యపై వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన లంబాడ వలసపై ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రత్యేక కమిషన్ నియమించి ఆదివాసులకు న్యాయం చేయవలసిన బాధ్యత ఉందని సమావేశం తీర్మానించింది. అంతిమంగా ఏస్టీలలో వర్గీకరణ అంశం అనేది శాస్త్రీయమైనది కాదని లంబాడీలని ఎస్టీలనుండి తొలగించి ఆదివాసీలకు న్యాయం చేయాలని లేదంటే పోరాటాలు తప్పవని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యమ నేతలు సనప కోటేశ్వరరావు, సీడం వివేక్, హేమంతురావు ఊకే,అరేం సుభాష్ చంద్ర, చంటి, సురేష్లు పాల్గొన్నారు.

---

# శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బతీసే గురుకుల కార్యదర్శి నిర్ణయాలపై చర్యలు తీసుకోవాలి: ఏఐవైఎఫ్

### - ఎమ్మెల్సీ కోదండరాంకు ఏఐవైఎఫ్ బృందం వినతి..



**తెలంగాణవీణ/కాప్రా:** ఎస్సీ గురుకులాల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులను భోధించడానికి బ్రహ్మకుమారీస్ సంస్థతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గురుకుల కార్యదర్శి విఎస్. అలగు వర్షిని సెప్టెంబర్ 2న ఒప్పందం చేసుకోనున్నారని, ఆధ్యాత్మికం పేరుతో మత ఛాందస విధానాలను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు అధ్యాపకులు కోదండరాం కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఆర్ఎస్ ఎస్ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లల్లోకి చొప్పించే విధంగా బ్రహ్మకుమారీస్ సంస్థ తో ఒప్పందం ఉన్నదని ఆరోపించారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధానాలను అవలంబించాలని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 %ఖుష్ట్ర% అధికరణలో స్పష్టం చేశారన్నారు. కానీ, గురుకులాల్లో విద్యార్థులపై మత బోధను రుద్దుతున్నారా? అనే అనుమానాన్ని కల్గిస్తున్నాయన్నారు. గురుకులాల పరిధిలోని విద్యార్థుల్లో ఆందోళనను తగ్గించి, ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఈ తరగతుల్లో ప్రధానంగా ధ్యానం, మోటివేషన్, ఆందోళన నుంచి బయటపడడం వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సైకాలజిస్టులతో క్లాసులను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ గురుకులాల్లో ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల్లో స్టూడెంట్ కౌన్సెలింగ్ సెల్ మూతపడ్డాయని, వాటిని సత్వరమే నియామకాలు చేపట్టి కౌన్సిలర్లు,మానసిక నిపుణుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కానీ, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మానసిక ఒత్తిడికి గురయ్యేటప్పుడు సైకాలజిస్టులతో క్లాసులు చెప్పించాలే తప్ప ఆధ్యాత్మిక భావజాలాన్ని రుద్ది చొప్పించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకునేలా కోదండరాం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, ఒప్పందాన్ని రద్దు చేయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వినతిలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

---



## తార్నాక మెట్రో స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**తెలంగాణ వీణ/ఓయూ:** గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన ఉస్మానియానివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.తార్నాక మెట్రో స్టేషన్ వద్ద పుట్పాత్పై దాదాపు 45 నుంచి 50 ఏళ్ల మద్య వయస్సు ఉన్న ఓ వ్యక్తి పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 100 ఫోన్ నెంబర్పై సమాచారం ఇచ్చారు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఓయూ కానిస్టేబుల్ లు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా ఆ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్కు తరలించారు. మృతుడి ఒంటిపై షర్టు లేదు కేవలం బ్లాక్ కలర్ షార్టు మాత్రమే ధరించుకుని ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పీహెచ్ఎ డాక్టరేట్ అందుకున్న శంకరయ్య



**తెలంగాణ వీణ/ఓయూ:** గీతాంజలి ఫార్మసీ కళాశాలలో అసోసియేషన్ ప్రొఫెసర్గా పని చేస్తున్న శంకరయ్య పులిపాక పంజాబ్ యూనివర్సిటీ నుంచి పీహెచ్ పూర్తి చేసి డాక్టరేట్ను అందుకున్నారు. పంజాబ్ ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ డాక్టర్ ఆశీష్ సుట్టి డాక్టర్ ఎం. రవికుమార్ల పర్యవేక్షణలో 'డెవలప్మెంట్ ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్ఫినియా మ్యూటికా అండ్ ట్రేడ్స్కంటియా స్పాథేసియా యాంటీ-డయాబెటిక్ యాక్టివిటీ' అనే అంశంపై సమగ్రమైన పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకుగాను శంకరయ్యను యూనివర్సిటీ డాక్టరేట్తో సత్కరించింది. పేద కుటుంభం నుంచి పీహెచ్ఎ పూర్తి చేసి డాక్టరేట్ను అందుకోవడంపై పలువురు శంకరయ్యకు సోదరుడు ఆటో యూనియన్ నాయకులు బెజ్జాల కృష్ణమూర్తి, కుటుంభ సభ్యులు ఎ అభినందనలు తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యతగా గుర్తించాలి : కౌకుట్ల చంద్రారెడ్డి




**తెలంగాణవీణ/కీసర :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా స్వచ్ఛ ఆటోలకు అందజేసి ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజేంద్రకుమార్, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్ తెలంగాణ సాంస్కృతిక కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ వర్ధంతి

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** సీనియర్ నాయకుడు మాజీ TPCC Delegate కీ"శ" జీడి శ్రీనివాస్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం మల్కాజిగిరి గాంధీ పార్క్ వద్ద అనందన కార్యక్రమం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరంజీత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్, మహిళ, యూత్, NSUI నాయకులు , కార్యకర్తలు హాజరయ్యారు.



తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుపుదాం...
జనరల్
మంగళవారం 03 సెప్టెంబర్ 2024

# బస్తీ దవాఖానాల నిర్వహణా లోపంపై ఎమ్మెల్యే ఆగ్రహం







**తెలంగాణవీణ/కూకట్పల్లి:** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో, తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయడం ద్వారా, పేద ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకొనే వారని,అలాంటి బస్తి దవాఖానాలను పట్టించుకునే నాధుడు లేడని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి ,బాలానగర్, బాలాజీ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీ దవఖానాలలో స్థానిక కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ బాబురావు లతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.దవఖానలో ఉన్న రోగులతో కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ,గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నెలకి 80 నుండి 90 మంది గర్భిణీ స్త్రీలకు డెలివరీలు జరిగేవని, అలాంటిది గత ఎనిమిది నెలలుగా ప్రతి బస్తీ దవఖానలో 20 నుండి 30 మందికి మాత్రమే డెలివరీలు జరగడం బాధాకరమన్నారు. సరైన సమయంలో వైద్యులు ఆసుపత్రికి రాక ,హాస్పిటల్లో సరైన సిబ్బంది లేక ఒకవైపు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని, హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బందికి, విష జ్వరాలు ప్రబలే ఈ సమయంలో సెలవులు పెట్టుకోవద్దని కోరారు. ప్రభుత్వ దవాఖానాలో కావలసిన సదుపాయాలకు, తన వంతుగా సహాయం చేస్తానని కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు, ఎలాంటి ఇబ్బందులు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని లోకాయుక్త ఆంధ్ర ప్రదేశ్ జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి వారు కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ భాస్కర రావు జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి వారికి దర్శనానంతరము శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.



**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సోమవారం రోజు శ్రీస్వామి వారికి భక్తులు కానుకల వివరాల రూపంలో వచ్చిన ఆదాయము రూ: 15,84,978 /- అని ఆలయ ఈఓ భాస్కర్ రావు తెలిపారు.**

- తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:


## కొండపై శివాలయంలో ప్రత్యేక పూజలు



**తెలంగాణవీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో రామాలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేసిన ఆలయ అర్చకులు సోమవారం ఉదయం శివునికి అభిషేకం నిర్వహిస్తారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి-నివాళు లర్పించిన మల్కాజ్గిరి కాంగ్రెస్ నేతలు

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆనందబాగ్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, రాందాస్ సంతోష్, ఎండి ఫరీద్, ఎండి ఫారుక్, పిట్టల నాగరాజు, రామచందర్, బాలరాజు యాదవ్, కన్నా, ఇస్తారి, శంకర్లు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు హైడ్రా నోటీసులు ఇవ్వడం బాధాకరం

**- నోటీసులపై న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాము: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**





**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటున్న నిరుపేద కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తూ, హైడ్రా అధికారులు నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని, అలా చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ,స్థానిక ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి, హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటూ జీవనం గడుపుకుంటున్న తమ కడుపును కొట్టి, ఇండ్లను కూల్చి వేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలుగా నివాసాలు ఉంటూ, ఇండ్లు నిర్మించుకొని జీవించే నిరుపేద కుటుంబాలు, హరిజన బస్తీ ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసాలు ఉండేవారని తెలిపారు. హమాలి పనులకు, కూరగాయ మార్కెట్లకు, కూలీలకు వెళ్లి కష్టం చేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు, జీవనం గడిపే ప్రాంతాలైన ఈ కాలనీలలో కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు. హైడ్రా అధికారులకు బడా బాబులు చెరువులు కుంటలు కబ్జాలు చేసి భవంతులు నిర్మించుకుంటే, వాటిని కూలగొట్టడం మర్చిపోయి పేదవారు నివసించే ప్రాంతాలలో కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు . కొంతమంది నాయకులు లీడర్లు చెరువు ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని, మళ్లీ వారే నిరుపేద కుటుంబాల పైన చర్యలు తీసుకోవాలని కోరడం హాస్యాస్పదమన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుపేదలు నివసించే ప్రాంతాలలో, హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని, ఇలాంటి చర్యలకు పాల్పడితే న్యాయస్థానానికి వెళ్లి పేద ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తామని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ కల్పించాలి: విక్రమ్ గౌడ్

**తెలంగాణవీణ/మేడ్చల్ ప్రతినిధి:** రాష్ట్రంలో సమగ్ర కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ ను కలిసి బీసీ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన హామిని నెరవేర్చాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి నిర్వహిస్తున్నామని ,అందులో భాగంగానే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి, కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం మేడ్చల్ అధ్యక్షుడు ఇంద్రం రజక, ప్రధాన కార్యదర్శి గౌతం ప్రజాపతి, సెక్రెటరీ పూస శివతేజ, అర్జున్, జాయింట్ సెక్రెటరీ సురేష్ ప్రజాపతి, మహేష్ రజక, మనోజ్ యాదవ్ బీసీ విద్యార్థి యువజన నాయకులు కలెక్టరును కలిసిన వారిలో ఉన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి ...

**- అరుణోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వాటర్ బాటిల్స్ పంపిణీ**



**తెలంగాణవీణ/నేరేడ్మేట్:** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా సోమవారం రామకృష్ణాపురంలోని వైయస్సార్సీపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా స్వగృహంలో వైయస్సార్ కు గుడి కట్టిన గుడిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నేరేడ్మెట్ లోని అరుణోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమం అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ప్రవేశపెట్టి ప్రజా రంజిక పాలన అందించారని గుర్తు చేశారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి, రైతులకు ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ ద్వారా పెద ప్రజలకు మెరుగైన వైద్యం , పేద పిల్లలకు ఉచిత ఫీజు రియంబర్స్మెంట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 86 ప్రాజెక్టులు ప్రారంభి అపర భగీరధునిగా ఎన్నో కార్యక్రమాలు చేసిన దివంగత మహానేత మన మధ్య దూరమై 15 సంవత్సరాలు కావస్తున్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సజీవంగా నిలిచారన్నారు.



తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL







## పారాబ్యాడ్మింటన్‌లో భారత్‌కు మరో పతకం.. !

పారాలింపిక్స్ 2024లో భారత్‌కు మరో పతకం లభించింది. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ SL4లో భారత పారా షట్లర్ సుహాస్ లాలినకెరె యతిరాజ్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈరోజు (సోమవారం) జరిగిన ఫైనల్లో సుహాస్ ఫ్రాన్స్‌కు చెందిన లుకాస్ మజూర్ చేతిలో 21-9, 21-13 తేడాతో ఓటమిపాలయ్యాడు. దీంతో మ్యాచ్ లో రన్నరప్‌గా నిలిచిన సుహాస్ రజతం సాధించాడు. దీంతో పారాలింపిక్స్ లో భాతర పతకాల సంఖ్య (స్వర్ణం92, రజతం5, కాంస్యం5) 12కు చేరింది.

## సుమిత్ సరికొత్త రికార్డు.. భారత్ ఖాతాలో మరో స్వర్ణం



పారిస్ పారాలింపిక్స్‌లో భారత అథ్లెట్లు రెచ్చిపోతున్నారు. తాజాగా జావెలిన్ త్రోయర్ సుమిత్ అంటిల్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈరోజు జరిగిన ఎఫ్64 విభాగంలో జావెలిన్ త్రో ఫైనల్లో సుమీత్ అంటిల్ స్వర్ణం సాధించాడు. జావెలిన్ ను 70.59 మీటర్ల దూరం విసిరిన డిఫెండింగ్ ఛాంపియన్ సుమిత్ ఆంటిల్%ొ%. ఈ క్రమంలో సరికొత్త వరల్డ్ రికార్డు కూడా నమోదు చేశాడు. విశేషమేమిటంటే%ొ% టొక్కో పారాలింపిక్స్‌లో 66.95 మీటర్లు జావెలిన్ విసిరి అతడు సృష్టించిన రికార్డును%ొ% ఈరోజు బద్దలు కొట్టాడు. కాగా, సుమిత్‌కు ఇది పారాలింపిక్స్‌లో వరుసగా రెండో స్వర్ణం. ఇక ఈ పోటీలో శ్రీలంకకు చెందిన దులన్ కొడితువాక్కు (67.03) రజతం సాధించగా, ఆస్ట్రేలియాకు చెందిన మైకేల్ బరియన్ (64.89) కాంస్యం సాధించాడు. ఈ విజయంతో భారత్ పతకాల సంఖ్య 14కి చేరింది.



## మహిళలు అదుర్స్.. బ్యాడ్మింటన్‌లో భారత్‌కు మరో పతకం !

పారాలింపిక్స్ 2024లో భారత్‌కు మరో పతకం దక్కింది. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఎస్‌యూ5లో భారత పారా షట్లర్ తులసిమతి మురుగేషన్ రజత పతకం సాధించింది. ఈరోజు (సోమవారం) జరిగిన ఫైనల్లో రన్నరప్ గా నిలిచిన తులసిమతి.. రజతం దక్కించుకుంది. చైనా క్రీడాకారిని యాంగ్ క్విక్సియా తో తలపడిన తులసిమతి%ొ% వరుస సెట్లలో 21-17, 21-10 తేడాతో ఓటమిపాలైంది. దీంతో భారత్ తృటిలో స్వర్ణ పతకం చేజార్చుకుంది. మరోవైపు ఇదే విభాగంలో భారత్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. కాంస్య పతక పోరులో డెన్మార్క్ క్రీడాకారిణి కేథరిన్ రోసెన్‌గ్రెన్‌తో జరిగిన మ్యాచ్‌లో మనీషా రామదాస్ 21-12, 21-8 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో పారిస్ పారాలింపిక్స్ లో భారత పతకాల సంఖ్య 11కి చేరింది.

## ఫార్ములా-4 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన హైదరాబాదీ బ్లాక్‌బర్డ్స్ రేసర్



భారత్‌లో తొలిసారి నిర్వహించిన ఫార్ములా నైట్ రేసింగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ రేసర్ అఖిల్ అలీభాయ్ సత్తా చాటాడు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2024 ఎడిషన్‌లో భాగంగా జరిగిన ఫార్ములా-4 ఇండియన్ చాంపియన్‌షిప్ రెండో రేసులో అఖిల్ విజేతగా నిలిచాడు. చెన్నైలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ సర్క్యూట్‌లో ఆదివారం (సెప్టెంబర్ 01) రాత్రి జరిగిన ఈ రేసును దక్షిణాఫ్రికాకు చెందిన అఖిల్ అందరికంటే ముందుంగా 30 నిమిషాల 0.3.445 సెకన్లతో అగ్రస్థానంతో పూర్తి చేశాడు. తన కారులో సమస్యల కారణంగా తొలి రేస్‌ను కోల్పోయిన అలీభాయ్ రెండో రేసులో మాత్రం అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగో స్థానం నుంచి పోటీని ఆరంభించిన అతను అద్భుతమైన నైపుణ్యం, మెరుపు వేగంతో దూసుకెళ్లి విజేతగా నిలిచాడు. అహ్మదాబాద్ అపెక్స్ రేసర్స్ జట్టుకు చెందిన దివీ నందన్ (30:03.704 సె) రెండో స్థానం, బెంగళూరు స్పీడ్‌స్టర్స్ రేసర్ జేడెన్ పేట్రియాట్ (30:04.413సె) మూడో స్థానంలో నిలిచారు. మరోవైపు ఇండియన్ రేసింగ్ రెండో రౌండ్ లో స్పీడ్ డెమన్స్ ఢిల్లీ జట్టు రేసర్ అల్వారో పరాంటే, గోవా ఏసెస్ జేకే రేసింగ్ డ్రైవర్ రౌల్ హైమాన్ అగ్రస్థానం సాధించారు. ఈ పోటీలకు హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ యజమాని అక్కినేని నాగచైతన్య, బెంగాల్ టైగర్స్ జట్టు యజమాని, దిగ్గజ క్రికెటర్ సౌరవ్ గంగూలీ హాజరయ్యారు.

## క్వార్టర్స్‌కు సబలెంక, వేకిక్



న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో మరో సంచలనం నమోదైంది. 3వ సీడ్, అమెరికా సంచలనం కోకా గాఫ్ జోరుకు ప్రి క్వార్టర్స్‌కు బ్రేక్ పడింది. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో గాఫ్ 3-6, 6-4, 3-6తో 13వ సీడ్, అమెరికాకే చెందిన నవ్వారో చేతిలో ఓటమి పాలైంది. మరో పోటీలో 2వ సీడ్, టైటిల్ ఫేవరెట్ ఆర్యానా సబలెంక 6-2, 6-4తో 33వ సీడ్ మెర్టెన్స్(జర్మనీ)ని ఓడించగా.. 7వ సీడ్, జంగ్ 7-6(7-2), 4-6, 6-2తో 24వ సీడ్ వేకిక్(క్రొయేషియా)ను ఓడించి క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. పోపొరిన్ జోరుకు బ్రేక్..మూడోరౌండ్‌లో 2వ సీడ్ నొవాక్ జకోవిచ్‌ను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరిన పోపొరిన్ జోరుకు బ్రేక్ పడింది. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో పోపొరిన్ 4-6, 6-7(3-7), 6-2, 3-6తో 20వ సీడ్, అమెరికాకు చెందిన టఫీ చేతిలో ఓటమిపాలయ్యాడు. మరో పోటీలో 4వ సీడ్ జ్వెరేవ్(జర్మనీ) 3-6, 6-1, 6-2, 6-2తో నకషిమా (అమెరికా)ను ఓడించి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. బోపన్న జోడీ ఓటమిభారత సీని యర్ ఆటగాడు రోహన్ బోపన్న ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలయ్యాడు. పురుషుల డబుల్స్‌లో ఫేవరేట్ అయిన బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ జోడీ ప్రి క్వార్టర్స్‌లో 1-6, 5-7తో అర్జెంటీనా జంట చేతిలో ఓటమి పాలైంది. దాంతో, డబుల్స్‌లో తిరుగులేని జంటగా పేరొందిన వీళ్లకు నిరాశే మిగలింది.

## అందుకే టీమిండియా కోచ్ పదవికి దూరంగా ఉన్నా: వీరేంద్ర సెహ్వాగ్

కుటుంబానికి దూరంగా ఉండలేకనే టీమిండియా హెడ్ కోచ్ పదవిపై ఆసక్తి చూపలేదని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. అయితే ఏదైనా ఐపీఎల్ టీమ్ కోచ్‌గా ఆఫర్ ఇస్తే మాత్రం చేస్తానని తన మనసులో కోరికను వెల్లడించాడు. టీమిండియా స్టార్ ఓపెనర్‌గా 15 ఏళ్ల పాటు ఆడిన వీరేంద్ర సెహ్వాగ్.. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అనంతరం కామెంటేటర్‌గా.. పంజాబ్ కింగ్స్ మెంటార్, సపోర్ట్ స్టాఫ్.. డైరెక్టర్ ఆఫ్ ది క్రికెటర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. 2018 వరకు ఆ పదవిలో కొనసాగిన సెహ్వాగ్.. 2017లో టీమిండియా హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకున్నాడు. కానీ అప్పటి క్రికెట్ అడ్వైజరీ కమిటీ(సీఏసీ) రవిశాస్త్రిని హెడ్ కోచ్‌గా నియమించింది. ఆ తర్వాత మళ్లీ సెహ్వాగ్ టీమిండియా హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకోలేదు. ఆసక్తి కనబర్చలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అందుకు గల కారణాన్ని వెల్లడించాడు. టీమిండియా బిజీ షెడ్యూల్ కారణంగానే తాను హెడ్ కోచ్ పదవికి ఆసక్తి చూపలేదన్నాడు. ఐపీఎల్ టీమ్‌కు కోచ్‌గా పనిచేయాలని ఉందని తెలిపాడు. 'అవకాశం వస్తే ఏదైనా ఐపీఎల్ టీమ్‌కు హెడ్ కోచ్‌గా పనిచేస్తాను. టీమిండియా హెడ్ కోచ్ పదవి మాత్రం చేపట్టలేను. ఎందుకంటే టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తే నేను మళ్లీ నా కుటుంబానికి దూరంగా ఉండాలి. ఇప్పటికే ఓ ఆటగాడిగా 15 ఏళ్ల పాటు ఇంటికి దూరంగా ఉన్నాను. టీమిండియాకు ప్రాతినిథ్యం వహిస్తే ఏడాదిలో 8 నెలలు ఇంటికి దూరంగానే ఉండాల్సి ఉంటుంది. హెడ్ కోచ్ అయితే మళ్లీ ఇదే రిపీట్ అవుతుంది. నాకు 14, 16 ఏళ్ల వయసు గల పిల్లలున్నారు. వారికి నా అవసరం ఉంది. ఇద్దరూ క్రికెట్ ఆడుతున్నారు. ఒకరు ఆఫ్ స్పిన్నర్ అయితే.. మరొకరు ఓపెనింగ్ బ్యాట్స్‌మన్. వారికి నేను ట్రైనింగ్ ఇవ్వాల్సి ఉంది. వారితో మరింత గడపాల్సిన అవసరం ఉంది. నేను టీమిండియా హెడ్ కోచ్‌గా వెళ్తే వారిని ట్రైన్ చేయడం కష్టమవుతోంది. అదే ఐపీఎల్ టీమ్‌కు కోచ్‌గా పని చేస్తే మాత్రం నా పిల్లలతో ఉండటానికి ఎక్కువ సమయం దొరుకుతుంది.'అని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.



## సూర్యకుమార్‌కు గాయం.. దులీప్ ట్రోఫీకి దూరం

ముంబై తరఫున బుచ్చిబాబు టోర్నమెంట్ ఆడుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అనూహ్యంగా గాయదపడ్డాడు. తమిళనాడుతో మ్యాచ్ సందర్భంగా స్కై చేతికి గాయమైంది. ఈ కారణంగా అతను దులీప్ ట్రోఫీ ఓపెనింగ్ రౌండ్‌కు దూరం కానున్నాడు. స్కై దులీప్ ట్రోఫీలో ఇండియా-సికి ఆడాల్సి ఉండింది. దులీప్ ట్రోఫీలో ఇండియా-సి మ్యాచ్ సెప్టెంబర్ 5 నుంచి 8 వరకు అనంతపురం వేదికగా జరుగనుంది. ఈ మ్యాచ్‌లో ఇండియా-సి.. ఇండియా-డితో తలపడనుంది. సూర్యకుమార్ గాయపడిన విషయాన్ని బీసీసీఐ వర్గాలు ధృవీకరించాయి. సై.. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ ఆకాడమీలో రిపోర్ట్ చేసినట్లు తెలుస్తుంది. స్కై గాయం కారణంగా దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌కు దూరం కావడంతో టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇవ్వాలన్న అతని కలలు కల్లలుగా మారిపోయాయి. స్కై లేకుండానే టీమిండియా మిడిలార్డర్‌లో తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. ఒకవేళ దులీప్ ట్రోఫీలో స్కై ఊహించిన దానికంటే అధికంగా రాణించినా జట్టులో చోటు దక్కడం? కష్టమే అవుతుంది. మిడిలార్డర్‌లో ఎవరిని ఎంపిక చేయాలో తెలియక టీమిండియా మేనేజ్‌మెంట్ ఇప్పటినుంచే తలలు పట్టుకుని కూర్చుంది. దులీప్ ట్రోఫీలో ప్రదర్శనల ఆధారంగా బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసే అవకాశం ఉంది. దులీప్ ట్రోఫీలో సీనియర్లు మినహా టీమిండియాలో చోటు ఆశిస్తున్న వారంతా పాల్గొంటున్నారు. దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ ఇండియా-ఏ, ఇండియా-బి మధ్య సెప్టెంబర్ 5న బెంగళూరు వేదికగా మొదలవుతుంది. అదే రోజు అనంతపురంలో ఇండియా-సి, ఇండియా-డి జట్లు పోటీపడతాయి. ఈ టోర్నీలో మొత్తం ఆరు మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి జట్టు తలో మూడు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ టోర్నీ అనంతరం స్వదేశంలోనే బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ మొదలవుతుంది. సెప్టెంబర్ 19న తొలి టెస్ట్, సెప్టెంబర్ 27న రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. అనంతరం అక్టోబర్ 6, 9, 12 తేదీల్లో మూడు టీ20 జరుగుతాయి.



## పాండ్యానే కెప్టెన్.. తేల్చేసిన ముంబై ఇండియన్స్..!

టీ20 వరల్డ్ హీరో హార్దిక్ పాండ్యా సుదీర్ఘ విశ్రాంతిలో ఉన్నాడు. వరల్డ్ కప్ తర్వాత శ్రీలంక సిరీస్‌లో పాండ్యా తేలిపోయాడు. పైగా టీమిండియా టీ20 కెప్టెన్సీ కూడా పోయింది. దాంతో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ సారథిగానూ అతడిపై వేటు పడనుందనే వార్తలు వినిపించాయి. అయితే.. ఆ వదంతుల్లో నిజం లేదని తెలుస్తోంది. అవును.. వచ్చే సీజన్‌లోనూ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించాలని ముంబై ఫ్రాంచైజీ భావిస్తోంది. ఒక్క ఎడిషన్‌తోనే అతడిని తప్పించడం సరికాదని ముంబై యాజమాన్యం అనుకుంటోందని టాక్. పదిహేడో సీజన్‌లో పాండ్యా 'టాక్ ఆఫ్ ది ఐపీఎల్'గా నిలిచాడు. అందుకు కారణం.. అతడి ఆట కాదండోయ్.. గుజరాత్ టైటన్స్ నుంచి అతడు ముంబైకి మారాడమే. అంతే.. కెప్టెన్సీ మార్పు ఎంత పెద్ద దుమారం రేపిందో చూశాం. రోహిత్ శర్మను కాదని పాండ్యాకు పగ్గాలు ఇవ్వడం ముంబై ఫ్యాన్స్‌కు నచ్చలేదు. దాంతో, పదిహేడో సీజన్ ఆసాంతం ఈ ఆల్‌రౌండర్ తీవ్రమైన ట్రోలింగ్ ఎదుర్కొన్నాడు. టీ20ల్లో విధ్వంసక వీరుడిగా శిఖరాలకు చేరిన పాండ్యాను సొంత అభిమానులే ఛీదరించుకున్నారు.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# నీలాంటి నాయకుడు ప్రజలకు అవసరం

**- తమ్ముడికి అన్న చిరంజీవ జన్మదిన శుభాకాంక్షలు**

**- మైలురాళ్లు దాటాలని కోరుకుంటున్నట్లు బాబు విషెస్**





ప్రజలకు ఈరోజుల్లో పవన్‌కల్యాణ్ లాంటి నాయకుడు కావాలని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రత్యేక ఫొటోను షేర్ చేశారు. మా పవర్ స్టార్‌కు శుభాకాంక్షలు.. బాబాయ్ పుట్టినరోజున అబ్బాయ్ విషెస్..'కల్యాణ్ బాబు.. ప్రతీ సంవత్సరం నీకు పుట్టినరోజు వస్తుంటుంది. కానీ, ఈ పుట్టినరోజు మరీ ప్రత్యేకం. ఆంధ్ర ప్రజానీకానికి కావలసిన సమయంలో కావాల్సిన నాయకుడు వాళ్ల జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి వాళ్ల ఇంటి పెద్ద బిడ్డగా వచ్చాడు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన ఒక నాయకుడిగా నిన్ను వాళ్ల జీవితాల్లోకి ఆహ్వానించారు. గుండెల్లో స్థానం ఇచ్చారు. అది సుస్థిరం. ఈ రోజుల్లో నీలాంటి నాయకుడు కావాలి, రావాలి. అద్భుతాలు జరగాలి. అది నువ్వు మాత్రమే చేయగలవు, చేస్తావనే నమ్మకం నాతో పాటు ఆంధ్ర ప్రజలందరికీ ఉంది. పుట్టిన రోజు శుభాకాంక్షలు. దీర్ఘాయుష్మాన్ భవ!' అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పవన్‌కల్యాణ్‌కు విషెస్ తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా మరెన్నో మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నా. చలనచిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

**- సినీ రాజకీయ ప్రముఖుల అభినందనలు**

**- డిప్యూటి సిఎం అంటూ అల్లు అర్జున్ విషెస్**



నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే పవర్‌స్టార్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు. 'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వన్ అండ్ ఓన్లీ పవర్‌స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని.. ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నా. వినయం, అంకితభావంతో మీరు భారీ విజయాన్ని అందుకున్నారు. ఇలాగే ప్రజల కోసం సేవ చేయాలని కోరుకుంటున్నానని నిర్మాత బన్నీ వాస్ అన్నారు. ఈ పుట్టినరోజు నాకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే జెండా పట్టిన జనసైనికులకు, నమ్మి నడిచిన నాయకులకు, నువ్వు వస్తే మార్పు తెస్తావ్ అని ఎదురుచూసే నాలాంటి ఎంతోమందికి మర్చిపోలేని బహుమానం ఇచ్చిన ఏడాది కాబట్టి. ఉన్నత విలువలున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుంటున్న మొదటి పుట్టినరోజు కాబట్టి మరీ ప్రత్యేకం. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లు జనసేనాని అంటూ అన్న నాగబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. ఎంతోమందిలో స్ఫూర్తి నింపిన నాయకుడు.. ఎన్నో లక్షల మంది ఆశాకిరణం.. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హ్యాపీ బర్త్‌డే కోట్లాది మంది ప్రేమ, ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు మెహర్ రమేశ్ ప్రకటించారు. ఇతడే మన కల్యాణ్ నుండి ఈయనే మన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరకూ ఎదిగిన మీ చరిత్ర అనితర సాధ్యం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మీ తీరు ఆచరణీయం. అన్నయ్యకు తమ్ముడిగా మొదలై లక్షలాది తమ్ముళ్ళకి అన్నయ్యగా మారిన మీరు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇంకా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి. కథానాయకుడిగా గెలిచి ప్రజల నాయకుడిగా నిలిచిన మీ జీవితం స్ఫూర్తి దాయకం. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ అని ఎస్‌కెఎన్ అన్నారు.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం




టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. విశ్వం టీజర్‌ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తున్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్‌లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ

**- అసహనం వ్యక్తం చేసిన కంగనా రనౌత్**



కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరికొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్‌ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటంటే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు. అనూహ్యమైన హింసను, అశ్లీలతను ప్రదర్శించవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే నిజజీవిత సంఘటనలను కూడా వక్రీకరించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్‌షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్‌బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.

# కిచ్చా సుదీప్‌తో హనుమాన్ మేకర్స్ చిత్రం

హనుమాన్'తో భారీ విజయం అందుకొంది ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ. తాజాగా ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కిచ్చా సుదీప్ హీరోగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ మేరకు సోమవారం సుదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా విశేషాలను వెల్లడించారు. 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారీ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రానికి 'బిల్లారంగా భాషా –ఫస్ట్ బ్లడ్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈమేరకు కాన్సెప్ట్ వీడియో షేర్ చేశారు నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written